ఓం శ్రీ సాయినాధాయ నమః

# సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019


సర్వం శ్రీసాయి

## *ఓం శ్రీ సాయినాధాయ నమః*

ఇది అష్టోత్తరశతనామావళి లో మొదటి నామము. చాలా ప్రభావము కలిగిన నామము. ఇది శ్రీ సాయి మహా మంత్రము అని చెప్పవచ్చును.

ఇందులో

ఓం,

శ్రీ,

సాయి,

నాధాయ,

నమః.

అను అయిదు మాటలు కలవు.

ఓం- అనగా నిరాకార పరబ్రహ్మ స్వరూపము.

శ్రీ- అనగా ఆకారము దాల్చిన పంచభూతాత్మకమైన ప్రకృతి.

సాయి అను పదము స+సాయి అని రెండు అక్షరముల కలయిక. మన గురు దైవము శ్రీషిరిడి సాయి.

స- అనగా సాకారమైన

ఆయి-అంటే అమ్మ, మాతృ తత్వము, అమ్మ ప్రేమ భావన.

నాధాయ- అనగా నాథుడు. భర్త. బరువు బాధ్యతలను వహించు వాడు.

నమః- న+మమ. నేను కాదు. నాలో ఉన్న నీవు.

ఓం శ్రీ సాయినాధాయ నమః

ఇది అష్టోత్తరశతనామావళి లో మొదటి నామము. చాలా ప్రభావము కలిగిన నామము. ఇది శ్రీ సాయి మహా మంత్రము అని చెప్పవచ్చును.

ఇందులో

ఓం,

శ్రీ,

సాయి,

నాధాయ,

నమః.

అను అయిదు మాటలు కలవు.

ఓం- అనగా నిరాకార పరబ్రహ్మ స్వరూపము.

శ్రీ- అనగా ఆకారము దాల్చిన పంచభూతాత్మకమైన ప్రకృతి.

సాయి అను పదము స+సాయి అని రెండు అక్షరముల కలయిక. మన గురు దైవము శ్రీషిరిడి సాయి.

స- అనగా సాకారమైన

ఆయి-అంటే అమ్మ, మాతృ తత్వము, అమ్మ ప్రేమ భావన.

నాధాయ- అనగా నాథుడు. భర్త. బరువు బాధ్యతలను వహించు వాడు.

నమః- న+మమ. నేను కాదు. నాలో ఉన్న నీవు.

సాయిబాబావారిని మీ తల్లిదండ్రులు ఎవరు? అని పలుమార్లు ప్రశ్నించగా "నా తండ్రి భగవంతుడు. నా తల్లి ప్రకృతి. వారి కలయిక వల్ల నేను ఈ దేహం పొందాను" అని చెప్పేవారు.

ఒక మహానుభావుడు సాయి అనే పదాన్ని వివరిస్తూ, "సాయి  అనగా సాకారమైన మాతృ తత్వము, ప్రపంచంలో ఉన్న అందరి తల్లుల ప్రేమనంతా ఒక చోట గుట్టగాపోసి, దానికి ఒక ఆకారం ఇస్తే ఆ గుట్ట షిరిడి సాయి రూపం దాలుస్తుంది" అని చెప్పారు.

ఓం శ్రీ సాయి అనే మాటలు సాయి యొక్క నిక్షిప్తమైన, అంత సులభంగా అర్థం కాని, అనుభవం ద్వారా మాత్రమే తెలుసుకొని తగిన, శ్రీ సాయిబాబా వారి అవతార రహస్యం దాగి ఉంది అనిపిస్తుంది.

ఇక నాధాయ అనగా బరువు బాధ్యతలను వహించు వాడు.శ్రీ సాయిబాబా "నీ భారములు నా పై వేయి, నేను మోస్తాను" అన్నారు. ఇది బాబా తన భక్తులకు ఇచ్చిన, భక్తులను భారరహితలను చేసే, భవ భారముల నుండి తేలిక పరచి, వారిని సులభముగా గమ్యం చేర్చే బాబా యొక్క వాగ్దానము. ఇదే బాబా యొక్క అవతార కార్యం.

నమః అనగా నేను కాదు. ఈ దేహం నేను కాదు. ఓ సాయి నాలో ఉన్న ది నీవే. నీకు నమస్కారము.

ఈ నామములో సాయి అవతార రహస్యం. సాయి అవతార కార్యం. మనలో మేలు కొనవలసిన విజ్ఞత  కనిపిస్తుంది.

అందుచేత ఈ నామము పరిపూర్ణమైన సాయి నామము. ఇది శ్రీ సాయి మహా మంత్రము.

శ్రీ సాయి మహారాజ్.